



వేసవి మిట్టమధ్యాహ్నపు మండుటెండలో వగర్చుకుంటూ రిక్షా త్రొక్కుతున్నాడు చంద్రన్న. రోహిణీకార్తె ఎండలు రోళ్ళను సహితం బ్రద్దలు కొట్టేటట్లు కాస్తున్నాయి. గువ్వలు సహితం గూళ్లను వదలి రావటానికి భయపడుతున్నాయి. కుక్కలు, పందులు మొదలగు వూరజంతువులు ఎండతాపాన్ని భరించలేక నాలుకలు చాచి, గీకారము పెట్టుటకు కూడా ఓపికలేక, చల్లని ప్రదేశము ఎక్కడా కానదేమా అని తపించి పోతూ ఆఖరికి రోడ్డుప్రక్కగల ఎండిపోయిన మురుగు కాలవలలో స్మారకం లేని వాటిలాగ పడుకొనసాగాయి. ఇది గుంటూరు నగరములోని ఎండల పరిస్థితి. దీనిని గురించి ఎక్కువ వ్యాఖ్యానించవలసిన అవసరము లేదు. ఎందుకంటే గుంటూరు, బెజవాడ నగరములలోని ఎండల తీక్షణత గురించి ఎరుగని ఆంధ్రుడు ఉండడు. ఇటువంటి ఎండలో చంద్రన్న బస్సు స్టాండునుండి పట్టాభిపురం వేపుగా రిక్షా తొక్కుతున్నాడు. చెమటతో తడిసి అతని చొక్కా ముద్ద అయిపోయింది. తలనుండి చెమట చెంపలమీదుగా కారుతూ అతనికి చికాకును కలిగిస్తున్నది. "అబ్బ ఏ ఎండ. పేనం తీసేసేనాగుంది" అనుకున్నాడు చంద్రన్న రోడ్డుమీదకూడ ఎక్కడా జన సంచారము లేదు. జనమంతా ఎవరి యిళ్ళల్లో వారు తలుపులు వేసుకొని, కిటికీలకు, ద్వారమండిగాలకు వట్టివేళ్ళ చాపలు, తడిపట్టాలు కట్టుకుని ఎండ వేడిమి నుండి తప్పించుకునే ప్రయత్నము చేస్తున్నారు. ఆఫీసుల పరిస్థితికూడా దరిదాపు యిలాగే వుంది పెద్దపెద్ద హోటళ్ళు అంగడులు నిద్రపోతున్నాయి. సోడాబండ్ల వాళ్ళ, ఐస్‌ఫ్రూట్ వాళ్ళ కేకలు మినహా రోడ్డు చాలామటుకు నిర్మానుష్యముగ వుంది. కూల్‌డ్రింకుషాపులు మటుకు అక్కడక్కడ తెరిచేవున్నాయి. కాని అంతవరకు వచ్చి త్రాగిపోయే వోపికకూడా ఎవరికీ లేదులా వుంది. అవికూడా తాపీగా నిద్రిస్తున్నాయి ఆయా షాపుల యజమానులు వుస్సూరుమంటూ తోటకూర కాడలలాగ, కుర్చీలలో వాలి కూర్చుని వున్నారు. చంద్రన్న రిక్షాలో వున్న మనిషి ఒక కూల్‌డ్రింక్ షాపువద్ద రిక్షా ఆపించి లోపలికివెళ్ళి ఒక డ్రింకుత్రాగి ఒక్కక్షణంసేపు అక్కడే కూర్చున్నాడు. ఈ లోపల చంద్రన్న పైపంచతో ముఖానికి, వంటికి పట్టిన చెమట తుడుచుకుంటూ "సీక్ ఎదవఎండ సంపేత్తున్నాది" అని తుపుక్కున వుమ్మి వేయబోయాడు. కాని ఎండకి ఎండిపోయిన అతని నోటినుండి వుమ్మి వెడలి బయటకురాలేదు. అతని నాలుక గొంతుకూడా ఎండిపోసాగినది. చంద్రన్నకూడా షాపులోకి వెళ్ళి కాసిని మంచినీళ్లు అడిగాడు అంతవరకు అక్కడే కూర్చున్న అతని రిక్షాలో మనిషి చంద్రన్న లోపలికి రావటంచూచి చివ్వున లేచి బయటకువెళ్ళి రిక్షాలో ఎక్కి కూర్చున్నాడు గిట్టుబాటు లేని యీ మంచినీళ్ళ బేరానికి షాపు యజమాని ముఖం [illegible]కుంటూనే చంద్రన్న ముఖాన కాసిని మంచినీళ్లు పోసి తాను కూడా ఒక భ్రాతృదేవన్న భంగిమలో కుర్చీలో రీవిగ కూర్చున్నాడు. దాహంతీరిన చంద్రన్న బయటకువచ్చి రిక్షాను తీసుకొని ముందుకు సాగాడు. కొంతదూరం వెళ్ళిన చంద్రన్నకు ఫైర్ యింజన్ ఘంటారావం వినపడింది. అతడు వులిక్కిపడి పక్కనే వెళుతున్న షోడా బండివాడిని 'ఎక్కడ బాబూ తగలడింది?' అని ప్రశ్నించాడు. 'పాత గుంటూరులోలాగ వుంది. నాకుకూడా సరిగా తెలీదు.' అని సమాధానమిచ్చి 'ఏ - షోడాలైమ్ జ్యూస్' అంటూ ముందుకు వెళ్ళాడు షోడా బండివాడు 'ఏం తగలబెట్టటాలో ఏమో! అగ్గి పెమాదాలు వచ్చి యిళ్లు కాలిపోతే అదివేరుమాట ఇలా కావాలని కాలబెడితే కాలిపోక ఏం చేత్తాయి ఈ కాలబెట్టటానికి తోడు యీ వడగాలి ఒకటి. ఒక యిల్లు కాలుస్తే వందయిళ్ళు కాలి పోయిసంటాయి. కచ్చలువుంటే బయటపడి ఎదురెదురగ సూసుకోవాల. అంతేకాని యిలా తగలబెట్టుకుంటె ఏం లాభం? ముసలోళ్లు, ముతకోళ్లు, పసిబిడ్డలు. ఆడోళ్లు పాపం ఏడుత్తూ ఎండలో కూకోటం ఆపైన వడదెబ్బ తగిలిసావటం "సీక్" పేదోళ్ళ బతుకులకు సుఖంనేదు. ఏ కట్టాలొచ్చినా ఆళ్ళకే వత్తాయి. డాబాలలో కూకునే బోళ్ళకు ఏటిరోగం? హాయిగా సినిమా సూసినట్టు సూత్తారు ఎదురుగుడిసె తగలడుతుంటే. అయ్యో ఎట్టాగున్నాడో!" యింటి

పైకి వచ్చింది చంద్రన్న ధ్యాస. 'పొద్దున్నేగా కాకులు కూస్తావున్నప్పుడు లేచి వచ్చిందు. ఇయ్యాల లేచి ప్రొద్దున్నే ఎవరి ముఖం చూచానో కాని బాడుగెంబడి బాడుగ తగులుతున్నది. ఇంటికి పోటానికికూడా తీరిక దొరకటంలేదు. అక్కరలేదనుకొని ఎల్తే అడిగేటోరు లేరులే. కాని యీ యిదంగా యియ్యాల ఎంత సంపాదిస్తానో సూడాలను కుంటున్నాడు అప్పుడే అద్దెబ్బులు పోను ఐదు రూపాయలదాక సంపాదించినాడు" మళ్ళీ 'అయ్య ఎట్టాగున్నాడో?' అనుకున్నాడు చంద్రన్న. 'వచ్చే పానం పోయే పానం అదిది. ముణ్ణాళ్ళ కిందట యిట్టనే యిష్ట తగలదుతున్నాయి. బయటకు వదండని పక్కెంటిసె లోని వాళ్ళంతా ఎక్కడో పొగచూరి వడగులిదటా వుంటే తానుకూడా అయ్యను తీసుకుని బయట వడ్డాడు. బయట మంచాకెంటలో చింతచెట్టు కింద అమ్మ నుక్కిమంచం ఏత్తే అయ్యను తీసుకెళ్ళి దానిమీద పడుకోబెట్టాడు భద్రంగా. వడదెబ్బ కొట్టిందో ఏం పాడో, ఆనాటినుండి మనసౌకరం వుంటంలేదు. ఎనబయ్యేళ్ళ పేలగింజలా వేలివోలా వుండి ఆడివక్కు తూత్తే ఏదైనా రోంతపోతే తాగుతాడు లేకుంటే లేదు. ఇలా 'ఎందయా నా అయ్యకు అని చెప్పి మందియ్యమ్మ అని అడిగితే ఆయాలిటికి మటుకు కాసిరి ఎట్టో సిన్నపోసి మన్నాడు తగ్గలేదయ్యా - అన్నెప్పటికి 'పోరా పో. యింకా ఆడికి మందేటికి వచ్చేటందుకు సిద్దమయ్యాడు' అంటూ కసురుకున్నాడు డాక్టరు. డబ్బు లివ్వకో లేనేమోనని అదియుండ అది. ఎలాగోలాగయి - ఉంటావయ్యా అని కాళ్ళాయేళ్ళా బడితే నమ్మితే - ఇయ్యనంటే యియ్యాలనుకో-పొమ్మన్నాడు పోనీలె వైద్యం నడిపే పెద్దాసుపత్రి ఉందిగాని ఆడికి పోతే ఆళ్ళ పేరోళ్ళలాగే ఎత్తరు పురుగుల్నిఇవతల కొట్టినట్టు యివతలికొదిలేస్తా. నీ [illegible] తిన్నగా తిందామంటే కడుపు నిండేవుండదు. కట్టుకుందామంటే వంటికి సరిగా బట్ట వుండదు. కూకుందామంటే పైన కప్పువుండదు. ఈటన్నిటికి తోడు ఆరోగ్యం లేకపోతే ఎట్టా సచ్చేది."

"ఏమ్ అన్న' అన్న రిక్షాలోని మనిషి కేకతో కళ్ళెంలేని గుర్రంలాగ సాగిపోతున్న చంద్రన్న ఆలోచనలకు అటంకము ఏర్పడింది అతను నిందొచ్చుకుని రిక్షాను ఆపేను. రిక్షాలోని మనిషి సూటుకేసుతో సహా దిగి జేబులోంచి రూపాయి నోటుతీసి చంద్రన్న చేతికి యిచ్చె. చిల్లరడబ్బులు కోసం ఆగాడు. జేబులోంచి గుప్పెడంత చిల్లర తీసి, [illegible] మిగిలిన పావలా అతని కిచ్చాడు చంద్రన్న. ఆ పావలాలో తిరిగి 10 పైసలు చంద్రన్నకు యిచ్చి, ఆ మనిషి [illegible] లోపలికి వెళ్ళిపోయాడు. 'ఎవరో దయాగల ధర్మరాజు. కష్టం గుర్తించి యిలా యిచ్చేటోళ్ళు యీ లోకంలో కొనా తక్కువమంది వుంటారు." అనుకుంటూ చంద్రన్న రిక్షాను వచ్చినవైపుకి త్రిప్పుకోసాగాడు. మూడు గజాలు వచ్చాడో లేదో - చంద్రన్నకు మరొక బాడుగ తగిలింది. "ఎక్కడికమ్మా?' అని ప్రశ్నించాడు చంద్రన్న "బండి బాడుగకు వస్తుందా?" అన్న ఆడకూతుర్ని.

"అరండల్ పేట అరవలైనుకు' ముక్తసరిగా సమాధానమిచ్చి వూరుకుంది ఆమె.

"బాగుంది గుంటూరుకు యీ పక్కనుండి ఆ పక్కకు తొక్కాలా మళ్లీ దేవుడా" అనుకున్నాడు చంద్రన్న వుసూరుమంటూ. "ఏమిస్తారు?" తిరిగి అతను ప్రశ్నించాడు. "నువ్వడుగు. మేము చెప్పేదేమిటి?" "ముప్పావల యిప్పించండి". 'ఇంకా నయం. అర్ధరూపాయి యిస్తాను" "అయితే కుదరదు" అంటూ చంద్రన్న ముందుకు సాగాడు. 'అదేమిటబ్బాయ్. సామానా పాడా. ఒక్క మనిషికి అర్ధరూపాయి కంటే ఎందుకు? పోనీ యింకో అణా తీసుకో" అంది ఆవిడ. చంద్రన్న వినిపించుకోకుండా వెళ్ళిపోవటం చూచి 'పోనీ పది అణాలు యిస్తాను, వస్తావా?" అని అడిగింది. చంద్రన్న తక్కున ఆగిపోయాడు. 'వూరికే ఖాళీబండి ఏసుకుని ఎళ్ళేకంటే పది అణాలు వస్తాయి. ఎందుకు పోగొట్టుకోటం" అని పించింది చంద్రన్నకు. 'రండి" అన్నాడు చంద్రన్న రిక్షా ఆపి. ఆమె వెళ్ళి ఎక్కగానే తాను కూడా సీటుమీదకి ఎక్కి కూర్చుని ముందుకు సాగాడు. బండి త్రొక్కుతున్న చంద్రన్నకు మళ్ళీ యింటి ఆలోచనలు రాసాగాయి. 'ఒకవేళ తన [illegible] తగిలితే అయ్యను ఎవరు [illegible] కి తెస్తా రన్నా? అప్ప ఎత్తుకరావటం ఎవ్వరి చేతకాదు తనకుతప్ప. ఆడు యిక లాభంలేదు. డాక్టరు చెప్పినట్టు సచ్చేటందుకు సిద్దమయ్యాడు" చంద్రన్న కళ్ళల్లో గిర్రున నీళ్ళు తిరిగాయి. "సీ. ఆడి ఆఖరి కోరికన కూడా తీరవలేకపోయాం. [illegible] గట్టమిదనే మట్టి కావాలని ఆడు కలవరించే [illegible]డు. ఆడి తాత ముత్తాతలు తండ్రి. తల్లి చివ[illegible]కి ఆడితోపాటు రక్తం ఎంచుకుని పుట్టిన యిద్ద[illegible]దమ్ములుకూడా ఆ వూరిలోనే మట్టి అయి[illegible]యారు. కాని ముసలోడికిమటుకు ఆ ప్రాప్తం లేక పోయింది. నేను రానో మొర్రో అంటూన్నా వినిపించుకోకుండా మంచి మాటలు చెప్పి, ఆ పెద్దోడు యీడకిలాక్కొచ్చినాడు. తీసుకొచ్చినవచ్చి నాడు మంచి సెయి సూత్తున్నాడా అంటే అదీలేదు ఒకనాడు యింటికి వచ్చినాడా అంటే నాలుగునాళ్ళ దాక యింటి ముఖం చూడడు నాయాల తిన్న బుద్ది కుదిరి యింటిలో పడి వుంటాడని పెళ్ళికూడా సేసేసింది అమ్మ ఆడికి. కాని. ఏం వయో జనం? ఆడి అలవాట్లు ఆడు మానుకోలేదు సరి కదా-ఆలిఅన్న అలుసుకొద్ది యింటికి వచ్చినప్పుడల్లా ఆమెనుతిట్టటమో కొట్టటమో చేస్తావుంటాడు పాపం! ఎన్ని మాటలు అన్నా బూమాతలా సహిస్తది. కాని నోరెత్తి ఒక్కమాటకూడా అనదు యీ యిల్లాలు. ఎందుకో వదినని సూత్తే యీ పెద్ద జాలి ఏస్తది నాకు. నిండు నీళ్ళు పోసుకుని వుంది. ఈయాలో రేపో నీళ్ళాడేటట్టున్నది కదా- ఆమెకు ఏమికావాలో ఏమికష్టమో విచారిస్తాడా అంటే అదీలేదు. ఆడి సినిమాలు, సీకార్లు, జూదాలు, తాగుడుతప్ప లచ్చిందేవిలాంటి యిల్లాలు యింట్లో ఒకతె వుందన్న యిసయంకూడా ఆడికి పట్టదు. ఆడి పెళ్ళాన్నికూడా నేను సాకాల. సీ - సిగ్గుమాలిన గాడిదకొడుకు." అన్నను తలుచుకొని తుపుక్కున వుమ్మివేశాడు చంద్రన్న. "ఆ ముసిలోడు సూత్తే పెద్దోడో, పెద్దోడో అని ఒకటే కలవరింత. ఆడుసూత్తేఆడి యిసయమే పట్టించుకోడు. ఇంటికివచ్చినప్పుడయినా అయ్యా నీ వంట్లో ఎట్టాగుంది? ఏం-కధ?" అని యిచారిస్తాడా అంటే అదీలేదు. అసలు ఆడిని కన్న అయ్య ఒకడున్నాడన్న సంగతికూడా ఆడికి గురుతుండదు. అతడికికూడా ఒక కొడుకుపుట్టి. ఆడుకూడా యీణ్ణి యిలాగే ఏడిపిస్తే అప్పుడు తెలిసొస్తాది నాయాలకి. అమ్మ ఏమనుకుంటూ వున్నదో—యీ సెంద్రి వచ్చినాడు యీ పూట యింకా తిండికిరాలేదు. ఈడిట్టనే సేత్తే. ఎప్పుడో- ఎక్కడో గుండెపగిలి సత్తాడు. సంపాయించింది యీ పూటకు సాలదా-కొంపకివచ్చి. కూడుతిని. కాస్తంతసేపు తొంగుని పోగూడదా-అని అను కుంటూ వుంటుంది పిచ్చి అమ్మ. పాపం సుఖ పడాల్సిన రోజులలో దానికి కష్టాలు జాస్తి అయినాయి. పదిపను రూపాయలిచ్చి ఒక పూట యింత కూడుపెడతారని, ఎవరింటోనో పాచిపనికి కుదిరింది వద్దే అమ్మా...యింటి పట్టున వుండవే అంటే యినిపించుకోదు. నీవు మటుకు ఎంత మందిని సాకగలవురా-సెంద్రిగా. యింకా నాకు వంట్లో వోపిక వుందిగా. మీ అయ్యలా మంచాన పడలేదుగా-అప్పుడెలాగూ తప్పదు. ఇప్పుడు నా పొట్టకైనా నన్ను సంపాదించుకోని. అని అంటూ వుంటుంది. దానికి వోపిక వుందీ. లేందీ నాకు తెలీదు. నేను ఎక్కడ కష్టపడిపోతానోనని దాని ఆరాటంకాని యీ వయసులో యింకా దానికి

మన ఆనందమునకు పరిపూర్ణమైన పూర్ణారోగ్యము నిరోగమయిన శరీరము ఆనంద నిలయము వ్యాధిని ప్రేరేపించు శక్తులు అనంతము-వాటితో పోరాడి గెల్చుటకు

అంబేశ్వర ఆయుర్వేద ఫార్మసీ (రిజిష్టర్డు)


హెడ్డాఫీసు మారుటేరు, ప.గో. జిల్లా, (ఆం.ప్ర)

వారి మందులు పూర్తిగా ఆధారపడదగినవి. వెంటనే వ్రాసి సుఖించుడు.

బ్రాంచి ఆఫీసు: విజయవాడ బీసెంట్‌రోడ్ LIC ఆఫీసు ఎదురుగా.

వోపికేటి." తల్లిని గురించి దిగులుగా నిట్టూర్చాడు చంద్రన్న. 'రామిగాడు ఏం సేత్తావున్నాడో! ఎదవ ఎండలో తిరుగుతున్నాడో ఏమో. ఆడు మంచోడే. కాని తోటి పిల్లకాయలు అణ్ణి గోలీలు, గోటి బిళ్ళలు, బచ్చాలు ఆడదాం - రమ్మంటూ పిలుత్తా వుంటారు. తాను కనుక యింట్లో వుంటే అణ్ణి మధ్యాన్నంపూట యాడికీ కదలనీకుండ, తనకాడనే కూకోబెట్టుకుంటాడు. ఎన్ని సంగతులు సెపుతాడు ఎదవ. ఆడికి ఎన్ని సంగతులు తెలుసని! ఓయబ్బో ఆడు మాటాడుతావుంటే ఎంత సొమ్పంగా వుంటుందని. ఇంకా ఆరు సమచ్చరాలు ఆబళ్ళో సదవాలంట. ఆ తరువాత నాలుగు సంవత్సరాలు అదేదో పెద్దబడి అంట. అందులో సదవాలంట. అప్పుడేమో నౌకరీ వస్తదంట. ఇయన్ని ఆడు ఎంత సెక్కగ సెపుతాడని, నాకు అర్థమయేటట్లు. నాకు గనక నౌకరీ వస్తే నిన్ను రిక్షా తొక్కనియ్యనన్నయ్యా - అంటూ వుంటాడు ఎదవ. ఆడికి నేనంటే ఎంత పేనం. పెద్దోడంటే ఆడికి ఎడనే పడదు. అణ్ణి సూత్తే సాలు, అసయ్యించుకుంటాడు. చిన్న నన్నాని అయినా ఆడికి ఎన్ని యిసయాలో తెలుసు. ఏది తీసికెళ్ళి యిచ్చిన నిముసంలో సదివి పారేత్తాడు. సినిమా బళ్ళమీద పేర్లు సదివి ఏ సినిమా అయ్యింది నాకు సెపుతాడు. అందులో ఎవురెవురు ఏసిందికూడా సెపుతాడు. అవన్ని అందులో వుంటాయి కామోసు. సదువు వస్తే నిజంగ ఎన్ని యిసయాలు తెలుసుకోవచ్చు. ఆడికి యియ్యాల యీ మాత్రం సదువు అబ్బుతున్నాదంటే దానికి ఎంత కట్టపడాల్సి వచ్చినది. ఇంట్లో ఎవురికి అణ్ణి సదివించటం ఇట్టంలేదు అణ్ణి పెద్దబళ్ళో సేరిపించే

రోజున ఎంత గొడవైందని. ఎందుకురా సెంద్రిగా యింటా వంటా లేని ఈ సదువులు యాడికి. ఇప్పటిదాకా సదివింది సాలదా. ఎవరింట్లోనన్నా పనికి పెడితే ఎదిసో రూపాయలిచ్చి ఒకపూట కూడు పెడతారు అని అమ్మ అయ్య అన్నప్పుడు తాను 'గయ్'మని లేచిందు పొండి - సాల్లే - అట్టా అనుకునే మమ్మల్నిద్దరిని గాడిదల్ని చేసి వదిలినారు. అణ్ణికూడా పాడు సెయ్యాలని సూత్తున్నారా - నా కంఠంలో పానం వుండగా ఆడిని అట్టా కానియ్యను. అంటూ, ఆ... ఆ .. కానీయవు. కానీయక ఏమి సేత్తావురా, కలెకటేరు సేత్తావా. పీపేడు సేత్తావా తమ్ముడిని అళ్ళకు ఆడిమీద పేమ లేనట్టు మహా నీకే వున్నట్టు మాటాడతావున్నావు. ఏదైనా హోటేలులో పెడితే లచ్చనంగా ఏభై రూపాయలిత్తారు. తిండికూడా గడిచిపోద్ది అదృష్టముంటే ఆడనే బాగా సంపాదించుకుం లచ్చాధికారి కావచ్చు అని అన్నాడు. అక్కడనే కూర్చున్న పెద్దోడు. ఆడిని ఎవరో అడిగినట్టు. అప్పుడు తనకి ఎంతకోపం వచ్చిందని సాల్లేరా - నీ సలహా ఎవరూ అడగలా. కానీ పెట్టే నాయాలుకు మల్లే కూయమాక. నా యిట్టం వచ్చినట్టు నేను సేసుకుంటా - మద్దెన నీకెందుకు. రేపు నీ పిల్లకాయల్ని అట్టే పెట్టుకో హోటేలులో అంటూ తాను రామిగాడిని తీసుకుని బయటకు వచ్చేశాడు. అణ్ణి తిన్నంగ తీసికెళ్ళి బళ్ళో చేరిపించి వచ్చేశాడు ఇంట్లో ఒక్కరు నోరెత్తలే - అందరు కుక్కిన పేన్లకి మల్లే పడివున్నారు. ఆడు మటుకు ఆడు బళ్ళో సేరిపించినందుకు నా మాట దక్కిత్తానే వున్నాడు. గొప్పింటి పిల్లకాయల్తో సమంగ మార్కులు తెచ్చుకుంటున్నాడు.




అణ్ణి సూత్తే ముచ్చటేస్తది. ఏమైనాసరే. ఆడు ఎంతదాకా సదివితే అంతవరకు సదివించాల. ఆడైనా నౌకరీ సేసుకుంటూ. గౌరవంగా బతుకుతుంటే సూడాల. నాకుమల్లే ఆడుకూడా రిక్షాతొక్కుకుంటూ, ఏ పూట తిండికి ఆ పూట పాటుపడకూడదు దర్జాగా నౌకరీ సేసుకోవాల." తమ్ముడిని గురించి అభిమానముగ తలపోయసాగాడు చంద్రన్న. ఇంతలోనే రావలసిన లైనుకి అతని రిక్షా వచ్చింది. ఏ అర్ధరోజుకి త్రిప్పాలో అంతుపట్టని చంద్రన్న 'ఎటు పోవాలమ్మా?" అని ప్రశ్నించాడు రిక్షాలో ఆమెను ఉద్దేశించి. "ఇదిగో కుడివేపుకు త్రిప్పు. అదిగో ఆ నాలుగో యింటిదగ్గర ఆపు. అంది ఆవిడ. చంద్రన్న తీసికెళ్ళి అక్కడ రిక్షా ఆపగానే ఆవిడ రిక్షా దిగి, అరవై పైసలు అతని చేతిలో పెట్టి లోపలికి పోబోయింది

"అదేమిటమ్మా. యింకా రెండు పైసలు వస్తాయి." అన్నాడు చంద్రన్న. 'ఎలాగబ్బాయ్. అణాకి ఆరు. పది అణాలకి ఎనిమిది ఆరుల అరవై సరిపోయింది గా' అంది ఆవిడ. 'భలేవారే అర్థరూపాయి. బేడకింద లెఖ్ఖగట్టియిస్తుంది. లేకపోతే మేము నష్టపోతాము" అన్నాడు చంద్రన్న వినకుండ. "ఏమి నయా పైసలో ఏమో. చస్తున్నాము వీటితో. నీకు రావలసింది యింకా రెండు పైసలేగా యిదిగో పట్టు. తీసుకో ఈ భాగ్యానికి నేను చేసేది లేదులే అంటూ అని రెండు పైసలు నాణెము రిక్షాలోకి గిరవాటెట్టి విసురుగ వెళ్ళిపోయింది. చంద్రన్నకు నవ్వు కోపం రెండూ వచ్చాయి. "బలే తల్లివే. ఆ రెండు పైసలకోసమేగా యింత సేపు వాదులాడినావు. సెదిందిలేదులే అంటకా వెడతానన్న బయంకొద్దీగా యియ్యకుండ దాపెట్టుకున్నావు మీకేటి పొద్దున్న లేచింది మొదలు రూపాయిలు రూపాయిలు ఖర్చుపెడతారు. మాలాటి పేదోళ్ళకు ఆ రెండుపైసలే ఎక్కువ" అనుకుంటూ చంద్రన్న బండిని ఒకపక్కగా తీసుకొచ్చి బండిలో ఎక్కి కూర్చుని చిల్లర మొత్తం తీసి లెఖ్ఖ పెట్టుకోసాగాడు. బాడుగ డబ్బులు పోనూ మొత్తం ఆరున్నరదాక సంపాదించటము చూచి చంద్రన్న ముఖం వికసించింది. 'తస్సాదియ్యకొయ్యా - ఇప్పటికప్పుడే ఆరున్నరదాక సంపాదించిన. సాయంత్రం అయ్యేటాలికి పది రూపాయలు అవుతాయో ఏమో. సమత్సరంనుండి రిక్షా ఏత్తున్నా. యియ్యాల సంపాదించినంత ఎప్పుడూ సంపాదించల " అనుకుంటూ రిక్షాను తీసుకొని ముందుకు సాగాడు చంద్రన్న. కాస్త దూరం రాగానే చంద్రన్నకు దాహం అనిపించింది. రిక్షాను ఒకపక్కగా ఆపి [illegible] నున్న బజారు పంపుదగ్గరకెళ్ళి తిప్పి చూశాడు. పంపునుండి చుక్క నీరు రాకపోయ [illegible] - 'సీ. ఏం పెబుత్వం - ఎదవ పెబుత్వం [illegible] లో నీళ్లు కావాలో ఆ కాలంలోనే లేకుండా సేత్తే మనుసులు సావాలా - బతకాలా." అనుకుంటూ రిక్షాబండి దగ్గరికి వచ్చాడు. చంద్రన్న. "ఎక్కడా ఒక సోడాబండికూడా లేదు. సోడా అన్న కొట్టిచ్చుకుని తాగుదామంటే" అనుకుంటూ రిక్షాను తీసుకుని బయలుదేరాడు.

ఒక్క మలుపు అన్న తిరిగాడో లేదో మ

చంద్రన్నకు బాడుగ తగిలింది.

"ఈసారి దగ్గరే. సినిమా టాకీసుకు ఎల్లాలిట. అంటే మాటినీకన్నమాట. అయితే ఇంకా మూడు కూడా అయివుండదు." అనుకుంటూ చంద్రన్న బేరం కుదుర్చుకుని. ముందుకు తొక్కుకుంటూ వెళ్ళిపోయాడు. సినిమా టాకీసువద్ద సోడాబండి వున్నా - చంద్రన్న సోడా కొట్టించుకొని త్రాగక టాకీసులో నిలువచేసే నీటితొట్టి వద్దకు వెళ్ళి ముఖం. కాళ్ళు, చేతులు కడుగకొని. కడుపు నిండా నీరు త్రాగాడు." ఆ ఎదవ సోడాకంటే యీ నీళ్ళే నయం. సల్లంగానైనా వున్నాయి." అనుకుంటూ రిక్షా దగ్గరకు వచ్చి. పై పంచతో ముఖం తుడుచుకోసాగాడు. ఇక చంద్రన్నకు రిక్షా తొక్కబుద్ధి పుట్టలేదు. అక్కడే - ఎక్కడైన రిక్షాను ఆపి, అందులోనే కూర్చుని ఒక కునుకు తీదామనిపించింది అతనికి. కానీ అతని మనస్సు పనేమిరా వీలులేదన్నది. 'మధ్యాహ్నము భోజనానికికూడా వెళ్ళకుండా - సాయంత్రం వరకు ఎంత సంపాదిస్తానో చూడాలి అనుకొని యిప్పుడు కునుకు తీస్తానంటావే" అని గద్దించినట్లున్నది. దానికి అతడు 'ఈణ్ణుంచి బేరాలు ఎక్కడికెల్లి వస్తాయాబ్బా" అని అనుకోసాగాడు.

"స్టేషనుకుపో - యిక్కడినుండి స్టేషను దగ్గరేగా అక్కడనుండి బేరాలు తప్పక తగలవచ్చు." అంటూ, అతని మనస్సులో పూరుకోక హెచ్చరించినట్లున్నది. దానికి అతడు 'నిజమే స్టేషను కాడికి ఎల్లితే తప్పక తగలవచ్చు. అంతగా రాకపోతే అడనే కాసేపు కునుకుతీస్తా." అనుకుంటూ స్టేషను వేపుగా రిక్షాను తీసుకుని రివ్వున సాగిపోయాడు రిక్షావాల చంద్రన్న.

సాయంత్రం ఐదు-ఐదున్నర అయివుంటుంది వడగాలితగ్గి వాతావరణం చల్లబడక పోయినా. ఎండవేడిమి కొంతవరకు తగ్గినదనే చెప్పవచ్చును బజార్లలో రద్దీ పెరిగినది. జనం హడావిడిగ తిరుగుతున్నారు. కార్లు. లారీలు. మోటారు సైకిళ్ళు దుమ్ము లేపుకుంటూ ముందుకు సాగిపోతున్నాయి. హోటళ్ళు. షాపులముందు శుభ్రముగా వూడ్చి. నీళ్ళుచల్లి. వచ్చే జనానికి వసతి కలిగించటానికి ప్రయత్నాలు చేయబడుతున్నాయి. మధ్యాహ్నమంతా తాపీగా నిద్రించిన హోటళ్ళు. సాయంత్రమయ్యేసరికి. ఒక్కసారి వులికిపడి నిద్రలేచిన పసివానికిమల్లే రోదనధ్వని ప్రారంభించాయి. అనగా బజారులోని ప్రతి హోటలు సినిమారికార్డుల సంగీతముతో హోరెత్తి పోతున్నాయి. అవి వింటానికి వచ్చి అరకప్పు కాఫీని ఆరు గంటలు సేవించే మహానుభావులతో ఆయా హోటళ్ళు క్రిక్కిరిసి వున్నాయి. పొలంతా బేరాలులేక వాడుముఖాలతో వుసూరుమంటూ కూర్చున్న యజమానులు యిప్పుడు షాపులోకివచ్చే జనాన్ని వుషారుగా ఆహ్వానిస్తూ చీకటి పడకుండానే. సూర్యాస్తమయం కాకుండానే తమ తమ షాపులలో ట్యూబ్‌లైట్లు. మంచి కాంతిగల మెర్క్యూరీ లైట్లు వెలిగించి వేస్తున్నారు. బహుశా ఆ లైట్లు కాంతిలో తాని వస్తువులు నజరుగ కనబడి కొనుబడిదారులను బాగా ఆకర్షించవని వారి వుద్దేశ్యముకాబోలు. పగ


# ప్రగతి
## సచిత్రవారపత్రిక

## ప్రకటన రేట్లు

| | |
|---|---|
| కాజుయల్ కాలం సెం. మీ. | రు. 4-50 |
| కాంట్రాక్టు ,, ,, | 3-50 |

[ఒక సంవత్సరానికి 250 సెం. మీ. మరియు ఆపైన]
కనీసం 5 సెం. మీ. x సింగిల్ కాలం

## రేపర్స్ : బ్యాక్ కవర్

| | ఒకసారి వేయడానికి | |
|---|---|---|
| ఒక రంగులో కాజుయల్ | ,, | రు. 375/- |
| కాంట్రాక్టు | ,, | రు. 325/- |
| రెండు రంగులలో కాజుయల్ | ,, | రు. 425/- |
| కాంట్రాక్టు | ,, | రు. 375/- |
| మూడు రంగులలో కాజుయల్ | ,, | రు. 475/- |
| కాంట్రాక్టు | ,, | రు. 425/- |

### రెండవ మరియు మూడవ రేపర్ ఒక రంగు

| | | |
|---|---|---|
| కాజుయల్ | ఒకసారికి | రు. 350/- |
| కాంట్రాక్టు | ,, | రు. 300/- |

### లోపలి పేజీలు

| | | |
|---|---|---|
| కాజుయల్ | ఒకసారికి | రు. 300/- |
| కాంట్రాక్టు | ,, | రు. 240/- |

*మీ వ్యాపారాభివృద్ధికి ప్రగతి సచిత్రవార పత్రికను ఉపయోగించుకొనగోర్తాము*

## చందా రేట్లు

| | పోస్టుద్వారా | ఏజెంటుద్వారా |
|---|---|---|
| 3 మాసాలకు | రు. 5-20 | రు. 4-50 |
| 6 మాసాలకు | రు. 10-40 | రు. 9-00 |
| సంవత్సరానికి | రు. 20-80 | రు. 18-60 |

## ప్రగతి సచిత్ర వారపత్రిక
విశాలాంధ్ర బిల్డింగ్స్
మాచవరం : : విజయవాడ-4.

లంతా ఎండవేడిమిని భరించలేక తలుపులు మూసుకుని యింట్లో కూర్చున్న జనం సాయంత్రమయ్యేటప్పటికి బాగా ముస్తాబు అయి, హాయిగా గాలి పీల్చుకునే వుద్దేశ్యముతో బజార్లంబడి పడితే ఆఫీసులలో, మ్యాట్నీ చూస్తూ సినిమా హాలులో క్రుగ్గిపోయిన జనం మాడు మొఖాలతో వుసూరుమంటూ యిళ్ళమొఖం పడుతున్నారు. ఈవిధముగ రోడ్లన్నీ జనమయముగ వున్నాయి, అప్పుడే ఫస్ట్‌షోకిగాబోలు సినిమాహాళ్ళముందు జనం యిసకరేణువులు చల్లినా రాలి క్రిందపడనట్లుగ క్రిక్కిరిసి వున్నారు. కిరాణా కొట్లల్లో, బట్టల షాపుల్లో, ఫ్యాన్సీ స్టోర్లల్లో, స్టీలు సామాను అంగడులలో, హోటళ్ళల్లో, కిల్లీ షాపుల వద్ద-జ-ఒకచోట ఏమిటి? ఎక్కడపడితే అక్కడ జనం. పైగా, క్యూ ప్రకారము నిలుచుని తమ అవసరాలను తీర్చుకునేటందుకు తాపత్రయ పడుతున్నారు. ఈ జన సముదాయాన్ని చూచిన సోడా బండ్ల వాళ్ళ వుషారు హెచ్చిపోయింది. వారు మాటి మాటికి సోడా - సోడా అని ఎలుగెత్తి అరుస్తూ - కిచ్-కిచ్ మంటూ తెగ సోడాకాయలు కొట్టేస్తున్నారు. సోడా బండ్లు, మిఠాయి బండ్లు రోడ్డుకు మధ్యగా వచ్చి, జనానికి తప్పుకునేందుకు కూడా సందులేకుండా చేస్తున్నాయి. వచ్చేపోయే రిక్షాలు, కార్లు, లారీలు, సైకిళ్ళు వెంటుక వాసిలో ప్రమాదాలను తప్పించుకుంటూ పరుగులెత్తుతున్నాయి వీటి మధ్య కాలినడకన నడిచే వారి పరిస్థితి వేరుగా చెప్పనే అవసరము లేదు. వారికి ఎటూ తప్పుకునే సందు దొరకనప్పుడు ఎక్కడ వున్నారో అక్కడే ప్రతిమలలాగ నిలబడి తమ నిస్సహాయతను ప్రకటిస్తున్నారు. "ఏ యిష్టం మా మీదనుంచే పోనిస్తారో. లేక ప్రక్కనించే వెళ్ళిపోతారో" అన్నట్లుగా కొన్ని బారణాసి దివాలా తీసిన షావుకారిలాగ, పోనీ ఫుట్‌పాత్‌ల మీదికి తప్పుకోవచ్చుగా అంటే, వాటి పరిస్థితి మరీ ఘోరముగా వుంది. షాపింగుకని లోపలికి వెళ్ళుతూ బయట నిలబెట్టిపోయిన సైకిళ్ళతో, ప్రక్కనేవున్న బడ్డీ దుకాణాలముందు నుంచుని గంటల తరబడి హస్కాలకి వేసే పుర ప్రముఖులతో అవి యిరుకుగా వుండటమేకాక, వాటిని బనీన్లు, కర్చీఫ్‌లు, రిబ్బన్లు, పిన్నీసులు, దువ్వెనలు, బెలూన్లు, బంతులు, ఈలలు, మొదలగు రోడ్డు ఫ్యాన్సీ అమ్మే వాళ్ళు పాత చొక్కాలు, కోట్లు రిపేర్‌చేసి అమ్మేవాళ్లు ఒక చిన్న పాత గుడ్డ పరచి, మగ్గిపోయిన మామిడి పండ్లను, మురుకులను, బజ్జీలను, గారెలను, మూజీడీలను వరుసగ పేర్చి యీగలు తోలుకుంటూ ఆరోగ్యం ఆడకూతుళ్ళు, తోటకూర, బచ్చలికూర, గోంగూర కట్టలు కట్టి, వడగాలికి అవి వాడిపోకుండా మధ్య మధ్య నీళ్ళు చల్లుతూ కూలి - నాలి చేసుకొనే జనం కొంటారని ఆశతో అక్కడే ఒక చిన్న మార్కెట్ తెరచి కూర్చునేవాళ్లు, మల్లెపూలు మాలలుకట్టి, అమ్మేవాళ్లు, వేరుశెనక్కాయలు పిప్పరమెంటు అమ్మే జంగిడీలవాళ్ళు, మొదలగు రోడ్డు మర్చెంట్లు గుత్తకు తీసేసుకున్నారులావుంది. వాటిమీద వారు యధేచ్ఛగా.. బజర్దస్తీగా వ్యాపారము జరిపేసుకుంటున్నారు. ఇటువంటి పరిస్థితులలో ఫుట్‌పాత్‌లమీద నడవటానికి వీలులేదు సరికదా — విశ్వామిత్రుడిలా వంటికాలుమీద నిలుచున్నా చోటులేదు. మెడికల్ కాలేజీలోనన్నా ఎలాగోలా తంటాలుబడి సీటు సంపాదించుకో వచ్చునుకాని సాయంత్రం బసుకుండి ఎనిమిది లోపు గుంటూరువంటి పురముల ఫుట్‌పాత్‌లమీద కాస్త నిలబడటానికి చోటు సంపాదించటం చాలా కష్టం ఇటువంటి జన మహాసముద్రములో తాను కూడా ఒక అలలాగ ఖాళీ రిక్షాను నడిపించుకుంటూ 'అబ్బ-ఏం జనం? మద్దెనమంతా యాడికెళ్ళినారు యీళ్ళంతా, అప్పుడొక యీగవుంటే ఒట్టు రోడ్డు మీద. ఇప్పుడు యాడికెళ్ళి వచ్చినారు? నేల యీనినటున్నదే చూడబోతే ' అనుకుంటూ రాసాగాడు చంద్రన్న. స్టేషనుకి వెళ్ళినప్పటినుంచి యిప్పటిదాకా అతని వూపిరి సలపకుండా బేరాలు తగులుతూనే యున్నాయి. అతనిసంపాదన మధ్యాహ్నము కంటె మరి రెండు రూపాయలు అధికముగ పెరిగింది ఇంతకు ముందుకూడా బేరంవస్తే యిక కాళ్ళే నొప్పించలేక బండిరానిచెప్పి వస్తున్నాడు. అతనికడుపులో ఎలుకలు గోతులు తవ్వుతున్నాయి. ఆకలి అతని పేగుల్ని నమిలివేయ సాగినది. 'ఇక ఏదో ఒకటి తినకపోతే లాభంలేదు.' అనుకున్నాడు చంద్రన్న. 'ఏమితిందామా" అని ఆలోచించుకుంటూనే అతను ఒక హోటలు ముందుకు వచ్చాడు. అది చాలా పెద్దహోటలు. అందలి పిండివంటల సువాసనలు చంద్రన్న నాసికేంద్రియమునకు తగిలి అతనినోట్లో నీరు వూరించసాగింది. ఒక్కక్షణం పాటు అక్కడే ఆగిపోయాడు

# చర్చా వేదిక

## గిరీశంపాత్రకు ఆధారం అప్పారావా?

"కన్యాశుల్కం రాయడంలో అప్పారావు సంఘ సంస్కారంతోబాటు నాటకరంగ సంస్కారాన్నికూడా ఉపలక్షించాడు. నాటకరచనకు వ్యావహారిక భాష అనర్హమనే అపోహను తొలగించడం ప్రధాన సంకల్పాలలో ఒకటి. ఈ ఆశయాలలో ఒక్కొక్కటీ ఒక్కొక్క అసాధారణ ప్రతిభావంతుని కృషిద్వారానే సిద్ధించగలిగినప్పుడు అన్నిటినీ దిగ్విజయంగా సాధించిన అప్పారావు ప్రతిభ నది వంటిదికాదు-సాగరం వంటిది" (శ్రీ కె. వి. రమణారెడ్డిగారి గురజాడ - వెలుగుజాడ లో 82 వ పేజీ చూడండి.)

అప్పారావు బహుముఖ ప్రజ్ఞాశాలి అనీ, సంఘ సంస్కరణాభిలాషి అనీ అందరూ ఒప్పుతుంటారు.

శ్రీ అప్పారావుగారి గురించి కొంతమంది పెద్దలు వ్రాసినదాన్నిబట్టి అప్పారావు లౌక్యుడు కాడనీ మహా పండితుడనీ నిర్ధారణ చెయ్యవచ్చు

అప్పారావేకనుక గిరీశం అయినట్లయితే గిరీశం లౌక్యుడు అయివుండేవాడుకాడు అలాగే ఆదర్శాలు తన పొట్టమీద కొట్టినప్పుడు ఆ ఆదర్శాలను తాత్కాలికంగా పక్కకు పెట్టి వుండేవాడేమో (చెప్పలేం) గాని ఆదర్శాలను మార్చుకుని వుండే వాడుకాడు.

కన్యాశుల్కం లేని మారేజి ఈ ప్రపంచంలో లేదనీ యిప్పుడు మారేజిలేకపోతే సివిలిజేషను పోతున్నదనీ అవమానకరమైన కొత్త డిస్కవరీలు చేసిన గిరీశమే కనుక అప్పారావయితే కన్యాశుల్కం వంటి రచన మనకి లభించి వుండేదికాదు.

సాటిలేని ప్రతిభ కలిగిన అప్పారావే గిరీశం అయినట్లయితే, గిరీశం పాత్ర కన్యాశుల్కంలో నాయక పాత్ర అయి వుండేది. ఇంక - గిరీశం ఆదర్శప్రాయుడుగా కూడా వుండి వుండేవాడు.

అప్పారావే గిరీశం, గిరీశమే అప్పారావు అనుకోవడం కన్నా, గిరీశం పాత్రకు అప్పారావు ఆధారం అనుకుంటే సబబుగా వుంటుంది.

మతాన్ని నమ్మకపోవడం, పురాణాలను ఎగతాళి చెయ్యడం, ఖాళీజాగాలో బైరాగి వున్నాడంటే నమ్మక, కర్రతో కొట్టడం మొదలైన అభ్యుదయ భావాలు గిరీశానికి సొంతంగా కనపడతాయిగాని, అప్పారావు నుండి ఎరువు తెచ్చుకున్నట్లుగా కనపడవు.

ఇంగ్లీషులో చక్కని పొయెట్రీ రాయడమూ, మంచి సమయస్ఫూర్తి కలిగి వుండడమూ గిరీశానికి అప్పారావు ఆధారం అని చెబుతాయి. కానీ, అప్పారావే గిరీశం, గిరీశమే అప్పారావు అని నిర్ధారణ చెయ్యవు.

ఎందుకంటే అప్పారావులో వుండే ప్రతిభను గిరీశం తక్కువగా తీసుకుని ఎక్కువగా వినియోగించుకున్నాడు గనుక.

గిరీశం పాత్రపోషణలో ముఖ్యంగా కనిపించేది స్వార్థం. అందువల్లనే గిరీశం పాత్ర సజీవమైందిగా నిలచివుంది.

అప్పారావే గిరీశం అయిననాడు గిరీశం నిస్స్వార్థపరుడిగా వుండితీరాలి.


ఇంతకూ నా ఉద్దేశ్యమేమిటంటే, కుటుంబరావు గారు చెప్పినట్లు గిరీశం పాత్రకు అప్పారావుగారు ఆధారం కావచ్చుకానీ ఆరుద్రగారు చెప్పినట్లుగా అప్పారావే గిరీశం గిరీశమే అప్పారావు కాదని.

అప్పారావే గిరీశము, గిరీశమే అప్పారావు మాత్రమేకాక కన్యాశుల్కంలోని అన్ని పాత్రలూ (అసిరిగాడు, బైరాగి మరియు పూటకూళ్ళమ్మతో సహా) అప్పారావుగారే అని ఆరుద్రగారు జిల్లెళ్లు తెగపొడిచి సాక్ష్యమెలా చెపుతారో?

— పి నా రా.

చంద్రన్నా. ఎలా లోపలికి ఎళ్లటమా?" అని ఆలోచిస్తూ. ఈ వూరువచ్చి దరిదాపు సంవత్సరం పైన అవుతున్నా. అతను యింత పెద్దహోటళ్ళలోకి వెళ్ళి ఎరుగడు. కావున అక్కడే ముందు, వెనక తచ్చాడ సాగాడు. ఇంతలోనే ఏం చంద్రన్నా - యిక్కడ నిలబడ్డావు?" అని పరిచయమైన కంఠం వినబడే సరికి "ఎవరా" - అని వెనుతిరిగి చూచాడు. ఎవరో కాదు. వెంకటేశ్వర్లు. అతను హోటలు ముందు సైకిలు ఆపి లోపలికివెళ్తూ 'యిక్కడ నిలబడ్డావేం?" హోటల్లో ఏమైనా తిందామనా? అయితే రా నాతోకూడా," అంటూ పిలిచాడు "లేదు బాబూ, వూరికేనే ఉంచున్నా. ఎల్లిపోతా" అంటూ అడుగు ముందుకు వేయబోయాడు చంద్రన్న. అయితే వుండు ఒక్క నిముషం సైకిలుచూస్తూ. యిప్పుడే వస్తా." అంటూ లోపలికి వెళ్ళాడు వెంకటేశ్వర్లు. విధిలేక అక్కడే నిలబడిపోయాడు చంద్రన్న. వెంకటేశ్వర్లు ఎవరోకాదు - రిక్షా ఓనరు. చంద్రన్న ఈ వూరికి వచ్చిన కొత్తలో ఏ ఓనరూ అతనికి రిక్షా యివ్వటానికి ముందుకు రాలేదు. ఏ పనిలేని చంద్రన్న పరివారంతో సహా పస్తులు పడి వుండాలిసివచ్చేది. తాను ఎన్నాళ్ళైనా ఆకలికి వోర్చుకుంటాడుకాని. ముసలి తల్లి-తండ్రి ముద్దుల తమ్ముడు అన్నంలేక మాడుతుంటే చూచి సహించలేక పోయాడు. వెంటనే వెళ్ళి వెంకటేశ్వర్లుని రిక్షా వేసుకుంటాను యిమ్మని అడిగాడు వెంకటేశ్వర్లు చంద్రన్నను ఒకసారి ఎగాదిగాచూసి బండి వేసుకోటానికి అనుమతి యిచ్చాడు. అంతవరకు చంద్రన్న ఎవరో వెంకటేశ్వర్లుకు తెలియదు. వెంకటేశ్వర్లు ఎవరో చంద్రన్నకు తెలీదు. దారినపోతూ అతనుకూడా ఒక రిక్షావోనరే నని గ్రహించి చంద్రన్న, షాపులో కూర్చునివున్న అతని సహాయము అర్థించాడు అంతే ఆరోజు నుండే చంద్రన్న విజాయితీ పట్ల వెంకటేశ్వర్లుకు వెంకటేశ్వర్లు మంచితనం పట్ల చంద్రన్నకు మంచి అభిప్రాయము ఏర్పడింది. ఒక్క నిముషం వుండమని చెప్పి పది నిముషాలు అయినా వెంకటేశ్వర్లు రాకపోయేసరికి చంద్రన్నకు విసుగనిపించింది. పైగా ఆకలిబాధ అతని నరాలను గుంజేస్తున్నది. "ఏదో ఒకటి తినాల. లాభం లేదు" అని ముందుకు ఒక్క అడుగు వేసిన చంద్రన్నకు మిరపకాయ బజ్జీలు అముతూ. ఒక ఆవిడ కనపడింది. వెంటనే అక్కడికి వెళ్ళి ఒక బేడ బజ్జీలు కొని తినేశాడు. రెండు సోడా కాయలు కొట్టించుకొని త్రాగేశాడు. అప్పుడు చంద్రన్న ఆత్మరాముడు కాస్త శాంతించాడు. అతని ఆకలిబాధ కొంతమట్టుకు అణిగింది. "ఎప్పుడూ తను ఏమి కొనుక్కొని తిన్నా అందులో కొంత తమ్ముడికి తీసికెళ్ళి యివ్వకుండా వుండే వాడుకాదు. "ఇవాళ తను బజ్జీలు తిన్నాడు, మరి ఆడికో" అనిపించింది చంద్రన్న మనస్సుకు. వెంటనే ఒక పావులా బజ్జీలుకొని. వాటిని ఆకులో భద్రంగ చుట్టించి పైపంచెలో పదిలంగా మూట కట్టాడు 'పాపం పుడుతూ ఒక బజ్జీలేనా. ఏదైనా మిఠాయికూడ పట్టుకెళితే బాగుండును" అనుకున్నాడు చంద్రన్న. ఈ ఆలోచన రాగానే అతడు ఒక మిఠాయిబండి దగరకి వెళ్ళి, కొద్దిగా జిలేబి తీసిబూంది కొని. వాటినికూడా పైపంచెలో ఒక మూలగా మూటకట్టాడు, తన యీ పనులన్ని ముగించుకొని హోటలు ముందుకు వచ్చేటప్పటికి వెంకటేశ్వర్లు బిల్లు చెల్లిస్తూ కనబడ్డాడు. బిల్లు చెల్లించిన వెంకటేశ్వర్లు బైటికివచ్చి, సైకిలు తీసికొని ముందుకు సాగాడు. 'ఏం - అలా ముఖం వాడిపోయింది మధ్యాహ్నం కొంపకివెళ్ళి కూడు తినలేదా" అని చంద్రన్నను అడుగుతూ. అతని ప్రశ్నకు సమాధాన మివ్వకుండానే చంద్రన్న అతనితోపాటు నాలుగు అడుగులు వేశాడు

"ఎక్కడికి షాపుకేనా బాబూ?" అని ప్రశ్నించాడు చంద్రన్న. వెంకటేశ్వర్లుని. "లేదురా-అలా పనివుంది. వెళ్ళిరావాలి. ఎందుకు? బండి అప్పచెప్పటానికేనా? షాపుకాడ నా బావమరిదిని కూర్చోబెట్టి వచ్చాలే. తీసువెళ్ళి బండి ఆడికి అప్పచెప్పు" అన్నాడు వెంకటేశ్వర్లు. చంద్రన్నకంటే ముందుగా వెళ్ళిపోవటానికి ప్రయత్నిస్తూ. "అయితే వుండండి డబ్బులు తీసుకెళ్ళురుగాని" అంటూ చంద్రన్న జేబులోనుండి డబ్బులుతీశాడు.' ఇయ్యమో బాడుగ డబ్బులు. ఇయ్యమోనే దాసుకునే డబ్బులు.' అంటూ చంద్రన్న విడివిడిగా వెంకటేశ్వర్లు చేతిలో బెట్టాడు చంద్రన్న. రోజూ తన సంపాదనని బట్టి పావలో. అర్థో. వెంకటేశ్వర్లుదగ్గిర దాచిపెడుతూ వుంటాడు ఈ విధముగా యిప్పటికి తను 256 రూపాయలు దాక దాచాడు ఎప్పటికిమల్లెనే యివాళకూడా దాచిపెట్టేటందుకు రెండురూపాయ లివ్వటం చూచి 'ఏరోయ్ యియాల దాచిపెట్టేటందుకు రెండు రూపాయలిస్తున్నావు. అంత ఎక్కవ సంపాదించినావా భస్తాపరానాయాల కూడుతినకుండ ఎండలో తొక్కితే దీనికంటే హాయిగా నైటుబండి ఏసుకోకూడదూ. శ్రమకు శ్రమాతక్కువ. డబ్బుకుడబ్బు ఎక్కువ" అంటూ పకపకనవ్వాడు వెంకటేశ్వర్లు అప్పుడే చంద్రన్న ముఖంలో మారుతున్న రంగుల్ని గమనించి." చంద్రన్న యిచ్చిన డబ్బుల్ని తీసుకుని జేబులో పెట్టుకుంటూ "సరే. యిక నేను వెళతా - నీవు తిన్నగా షాపుకాడ బండి అప్పచెప్పి యింటికి పో. యిక బేరాలకిపోమాక" అంటూ సైకిలెక్కి రివ్వున వెళ్ళిపోయాడు వెంకటేశ్వర్లు. బండితో సహా ముందుకు బయలుదేరాడు చంద్రన్న. "తనకు నైటుబండి ఏసుకోటం యిష్టంలేదని తెలిసికూడా వెంకటేశ్వర్లు అప్పుడప్పుడు యిట్టనే పరాసికాలాడతావుంటాడు. అందరూ యిట్టనే అంటావుంటే ఒకరోజు సూదామని నైటు బండి ఏసినాడు." ఇప్పుడు అది తలచుకుని ఛూ అంటూ కాండ్రించి వుమ్మి వేశాడు చంద్రన్న. "నైటుబండి అంటే ఏందో అనుకున్నా. ముండల కంపెనీకి దాఫర్ నా కొడుకు పనిచేయాలని తెలవదు. బాగా తప్పతాగి తూలుతూ వుండే దొరబాబులను, ఆడికి తీసికెళ్లాలిట అక్కడ యిట్టమైతే పైసాగా లెక్కకట్టి రూపాలిత్తారు. లేకుంటే పో-రా-సికేటి బాకీ అంటు ఎల్లిపోతారు. ఎన్ని పాపాలుసేయాల. ఎంత అన్యాయం సూడాల. నైటుబండి అంటే ఛూ ఛూ. వెంకటేశ్వర్లు సెప్పినట్టు నాలోటోడికి లాకీకాదు. వాటన్నిటికి తట్టుకు నేటోళ్ళు ఏసుకోవాలి అనాడే తను సెప్పేసినాడు. ఇక జన్మలో నైటుబండి ఎయ్యనని. అంతగా తిండికి లేనేదాళ్ళే ఏసుకోవాల. ఆనాడే తను సెప్పేసినాడు. యిక జన్మలో నైటుబండి ఎయ్యనని, అంతగా తిండికి లేకపోతే కాళ్ళుచేతులు కడుపులో దోపుకుని ఒకమూల తొంగుంటాగాని. చస్తే యిక జన్మలో నైటుబండి ఏయనని. దానికి వెంకటేశ్వర్లు నవ్వి వూరుకున్నాడు. కాని అప్పు



డప్పుడు యిట్టనే తనని ఏడిపించటానికి అంటా వుంటాడు. 'నైటుబండి ఏసుకోరాదటరా' అంటూ- అనుకుని నవ్వుకున్నాడు చంద్రన్న. ఇట్లా ఆలోచిస్తూనే చంద్రన్న వెంకటేశ్వర్లు షాపువద్దకు వచ్చేశాడు. రిక్షను వెంకటేశ్వర్లు బావమరిదికి అప్పజెప్పి తాను వెనక్కి మళ్ళాడు. "ఇంట్లో బొత్తిగా బియ్యం లేవు. నిన్న ఒక రూపాయి బియ్యం తెప్పించిండు. అవి రేత్రికి యియాల పొద్దుటాలకి సరిపోయి వుంటాయి. ఎలతా-ఎలతా యీడనించే కొనుక్కుపోతే మంచిది. ఇక్కడైతే ఒక గుప్పెడు ఎక్కువైనా ఏత్తారు" అనుకుంటూ చంద్రన్న ఒక కిరాణాకొట్టులోకి వెళ్ళి రెండు రూపాయల బియ్యం కొని, పైపంచెలో మధ్యగా పోయించుకొని గట్టిగా మూటకట్టాడు. ఒక అర్ధ రూపాయి శనగపప్పుకూడా తీసుకొని, అదికూడా ఒకమూల జాగ్రత్తగా మూటకట్టాడు. ఆ మూటను భుజాన వేసుకొని బయటకి వచ్చిన చంద్రన్నకు గోంగూర, పచ్చిమిరపకాయలు అమ్ముతూండటం కనిపించింది. గోంగూర శెనగపప్పు కలిపి పచ్చిమిరపకాయలు వేసి, పప్పుకూర వండుకుంటే భలే మజాగ వుంటుందనిపించిన చంద్రన్న బేరం చేసి బేడ గోంగూర, అణా మిరపకాయలు కొని, ముందుకు సాగాడు. కొంతదూరం వచ్చిన చంద్రన్న కాళ్ళు ఒక కిళ్ళీషాపువద్ద హఠాత్తుగ ఆగిపోయాయి. రంగురంగు బొమ్మలతో వింత కలిగిస్తూ, ఆకర్షణగా అక్కడకట్టబడిన పుస్తకాల తోరణాలను చూచేటప్పటికి. ఆ క్రితం రోజు రాత్రి జరిగినసంఘటనఒకటి చంద్రన్నకు జ్ఞాపకం వచ్చింది. "రాత్రి అన్నం తిన్నాక రామిగాడి పక్కలో పడుకున్నాడు. అడు ఏవేవో కబుర్లు చెపుతావుంటే వింటూ, కబుర్లు చెపుతున్నవాడిలా, ఒక్కసారి మానేసి - ఆకాశంకేసి ఆలోచనగా చూస్తూ. "అన్నయ్యా- నాకు చందమామకావాలి" అంటూ అడిగాడు రామిగాడు. అదివిని చంద్రన్న కిసకిస నవ్వసాగాడు. "వోరి వోరి" అంటూ. 'మొత్తానికి ఆయన పేరు పెట్టినందుకు నీవుకూడా ఆ రామసెందురికి మల్లేనే సేత్తావున్నావే! ఆయన కూడా నీకుమల్లేనే ఒకతూరి సందమామ కావాలి అంటూ పట్టుపట్టి కూకున్నాడంట. ఎంత సెప్పినా యినుకోలేదట. అప్పుడేమో ఆయన అయ్య వున్న మారాజు కామట్టి బంగారంతో సందమామ సేయిపించి యిచ్చినాడట నాకు కావాల్సింది ఆ చందమామ కాదన్నయ్యా? 'మరేటి?' "పుస్తకం చందమామ" "పుత్తకమా! అదెట్టాగుంటుంది?" అంటూ ఆశ్చర్యపోయాడు చంద్రన్న.

'వుంటుందిలే. నీకు తెలీదు. అందులో ఎంత మంచి కథలుంటాయని బళ్ళో తెప్పించేవారు. అక్కడ చదువుకునేవాణ్ణి. మరి యిప్పుడేమో ఒడికి కెలవలాయెమూ. ఎక్కడ చదువుకోను ఒక్క అర్థ రూపాయి డబ్బులియ్యన్నయ్యా - రేపు బజారుకెళ్ళి తెచ్చుకుంటాను" అంటూ అడిగాడు రామిగాడు. "వద్దు రావద్దు. నీవు బజారుకుపోవద్దు అడ రిక్షలు సైకిళ్లు, లారీలు, మోటార్లు తెగ వుంటాయి. దేని కిందయినా పడ్డావంటే దిక్కు వుండదు. మద్దేనం ఒడికొచ్చేటప్పుడు నేనుకొనుక్కొస్తాలే.' అంటూ నచ్చచెప్పాడు తమ్ముడికి చంద్రన్న. "తెప్పేక తీసుకురావాలి. మర్చిపోకూడదు.' అంటూ అన్నను ఒకసారి హెచ్చరించి "అట్టనేలేరా-" అని అతనన్నాక అప్పుడునిద్రపోయాడు రామిగాడు. "ఇంకా నయం. యిప్పటికన్నా గురుతొచ్చింది. లేకుంటే అట్టనే పోయివుందును యింటికి. పుత్తకంలేకుండా రావటం చూచి ఎంతగా నొచ్చుకునేవోడో పిచ్చి సన్నాసి" అనుకుంటూ చంద్రన్న షాపు వగ్గరికి వెళ్ళాడు. "ఎలాగ అడగాలా' అని సందేహిస్తూ నిలుచున్న చంద్రన్నను చూచి. షాపు యజమాని 'ఏమి కావాలని' అడిగాడు. "సందమామ" అనేశాడు అప్రయత్నముగ చంద్రన్న. అర్థంచేసుకున్న షాపుయజమాని పుస్తకాల తోరణం నించి ఒక పుస్తకం తీసి చంద్రన్నకు యిస్తూ దాని ఖరీదు చెప్పాడు. ముందు డబ్బులు యిచ్చి, తరువాత పుస్తకం తీసుకొని "సందమామ నిజంగ సందమామ లక్కనే మెరిసిపోతావుంది." అని అనుకుంటూ మురిసిపోయాడు. ఎక్కడ మానిపోతుందోనని మునివ్రేళ్ళతో పట్టుకుని ముందుకు సాగాడు. "ఇంకా కావల్సింది ఏమీలేదు. ఇంటికి ఎల్లి ఒక పావులా మసాలాకి ఒకపావులా నూనెకి, ఒకపావులా కట్టెపుల్లలికి కలిసి ఒక రూపాయి డబ్బులు అమ్మనేతికిస్తే సరిపోద్ది. ఈ రేత్రి, రేపొద్దటాలకి గడిచిపోద్ది. ఏడిసీల్లు పోసుకుని, ఏడేడి బువ్వతిని, రామిగాడిసేత యిందులోని కథలు సెప్పించుకుంటూ పడుకుంటే పేనం ఏడకి పోతుందో", అనుకుంటూ వడివడిగానడవసాగాడు చంద్రన్న. ఇంతలో వెనకనించి మోటారు సైకిలు మోతవినబడటముతో అతను రోడ్డుకు పక్కగా తప్పుకున్నాడు. కాని నిలబడటానికికూడా చోటు లేదని గ్రహించి, మళ్ళీ క్రిందిగ దిగబోయి, అతని పాదంక్రిందవున్న ఫుట్‌పాత్ అంచు అంతకు ముందే బాగా పగిలి వుండడముచేత, పెచ్చు వూడి పోవటముతో తూలి క్రిందపడ్డాడు. వెంటనే దులుపుకుంటూ లేవబోయాడు కాని యీ లోపలే లారీ రానూవచ్చింది. అతని మీదనుండి పోనూ పోయింది "అర్రెర్రె ... ఎంతపని జరిగింది. ఆపండి ఆ లారీని, పట్టుకోండి ఆ లారీ డ్రైవర్ని. రాంగ్‌సైడ్‌గా వచ్చిందేకాక మనిషి మీదనుండి పోనిస్తాడా- తప్పతాగి వుంటాడు. లేకపోతే తల క్రిందుగా డ్రైవ్‌చేస్తూ వుండాలి" అంటూ జనం హడావిడిగా కేకలు వేయసాగారు. కానీ ఆ లారీని ఆపేనాధు డెవరూ లేరక్కడ. తనకుతానే ఆగితే ప్రమాదమనుకుందో ఏమో ఆ లారీ అదే పరుగు లంకించుకుంది. జనమంతా రక్తపు మడుగులో తడిసి ముద్దలా పడివున్న చంద్రన్న చుట్టూ మూగారు "అయ్యో - పాపం - ఎవరి తాలూకు మనిషో' అంటూ. అతని తలకాయ పచ్చడిలాగ పగిలిపోయింది. గుర్తు పట్టటానికి కూడా వీలు లేకుండ. అతను పైపంచలో కట్టుకున్న బియ్యం, శనగపప్పు బజ్జీలు, మిరాయి. చేతులో పట్టుకున్న గోంగూర కట్టలు, చందమామ పుస్తకం రక్తంలో తడిసి వాటి నిజ స్వరూపాన్నే పోగొట్టుకున్నాయి. రక్తాన్ని చమటగా ప్రవహింపజేస్తూ సంపాదించిన అతని సంపాదన, తిరిగి అతని రక్తంలోనే విలీనమయిపోయింది. కాకులుకూస్తూవున్నప్పుడు యింటి నుండి లేచివచ్చిన చంద్రన్న, గువ్వలన్నీ గూళ్ళు చేరేవేళకి తానుకూడా యింటికి చేరబోతూ, మధ్యలోనే వేటగాడి దెబ్బతిని నేలకూలిన పక్షిలాగ కూలిపోయాడు. 'ఇక్కడవున్నా నేమిటి చెప్మా' అని తనని తానే ప్రశ్నించుకుంది. క్షణంసేపు దిమ్మరపోయిన చంద్రన్న ఆత్మ. అనంతవీధుల్లో పయనిస్తూ. ఇప్పుడు ఆ ఆత్మకు అయ్యను గురించిన ఆలోచనలు కాని అమ్మను గురించి బెంగగాని, తమ్ముడిపట్ల ఆప్యాయతకాని అన్నపట్ల అసహ్యత కాని, పదినపట్ల జాలిగాని సంపాదనపట్ల తాపత్రయం కాని, ఏ వక్కటి లేదు. అన్నింటికి అతీతమైన చోటుకే దాని ప్రయాణము.

★

## ఇదీ భారతం

బొంబాయిలో శివసేన దాడుల మూలంగా రైల్వేకు 17 లక్షల 79 వేల రూపాయల నష్టం వాటిల్లింది.

* * *

ఇండోర్ నగరంలోని కదబన్ ప్రాంతంలో మూడురోజులు సాగిన మత కల్లోలాల్లో 12 మంది మరణించారు.

* * *

భాక్రా ప్రాజెక్టు - చండీఘర్ పట్టణం తదితర పంజాబీ భాషాప్రాంతాలన్నింటినీ పంజాబ్‌లో కలిపే విషయం ఆలోచించక పోతే ఆత్మహననం చేసుకుంటానని 23సంవత్సరాల వయసుగల హరిజన యువకుడు హర్‌బాన్స్‌సింగ్ బాగ్లా ప్రకటించాడు.

* * *

మద్రాసు రాష్ట్రంలోని నాగర్‌కోయిల్‌లో ఒక డి. యం. కె. కార్యకర్తను చంపిన కేసులో నాగర్‌కోయిల్ కాంగ్రెస్‌అధ్యక్షుడు సైతం అరెస్టయినాడు.

* * *

నిరుద్యోగానికి వ్యతిరేకంగా ఉద్యోగ సాధనకోసం పోరాడడానికి అలాబాద్ నగరంలో "శిక్షిత్ బిరోజ్‌గర్ సేనా" పేరుతో చదువుకున్న నిరుద్యోగుల సేన నెలకొన్నది.